## నారాయణపురం గౌడ సంఘం మద్దతు

పర్వతగిరి: మండలంలోని నారాయణపురానికి చెందిన గౌడ సంఘం సొసైటీ సభ్యులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారికి ఎమ్మెల్యే అరూరి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు బొమ్మెర యాకాంతం, ఉపసర్పంచ్ బొమ్మెర లింగమూర్తి, సొసైటీ అధ్యక్షులు జనగాం యాకాంతం, రాములు, ముప్పిడి శ్రీనివాస్, కత్తి అమృతయ్య, మాజీ సర్పంచ్ ముప్పిడి రాములు, నాయకులు వెంకటయ్య, సాయిలు, ఎల్లాగౌడ్, శంకరయ్య, లక్ష్మీనారాయణ, సంపత్, కొమ్మాలు, సదయ్య, యాదగిరి, భాస్కర్, చీకటి బొంద్యాలు, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.


అరూరికి మద్దతు తెలుపుతున్న నారాయణపురం గౌడ సంఘం సభ్యులు

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

**ఎమ్మెల్యే అరూరి రమేశ్**

వర్ధన్నపేట, నవంబర్ 3: బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలే మూడోసారి ఘన విజయాన్ని అందిస్తాయని పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మండలంలోని కట్ర్యాలకు చెందిన పలువురు వివిధ పార్టీల కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే అరూరి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను పేదలకు అందించినట్లు తెలిపారు. మరింత ప్రగతి సాధించాలంటే మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కట్ర్యాల 4, 5వ వార్డుల సభ్యులు బండారి సత్తయ్య, మాటూరి మహేందర్, జంపాల రాజు, తీగల రాజ్‌కుమార్, కామిండ్ల వెంకన్న, మిట్టపల్లి యాదగిరి, ముత్యాల రమేశ్, చింతల రాజు, దేవేందర్ ఉన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్, సర్పంచ్ గుజ్జ సంపత్‌రెడ్డి, పార్టీ నాయకులు బైరి కుమారస్వామి, రాజు, సమ్మయ్య, మధుకర్, దేవేందర్, ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### కడుపులో పెట్టుకొని చూసుకుంటా

హసన్‌పర్తి: గ్రేటర్ ఒకటో డివిజన్ పరిధిలోని పలివేల్పులో శుక్రవారం వివిధ పార్టీలకు చెందిన 50మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే రమేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. డివిజన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీధర్, ఆత్మ డైరెక్టర్ గనిపాక కల్పనా విజయ్, గ్రామ అధ్యక్షుడు లోకేశ్, జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, ఖాదర్ పాల్గొన్నారు.

# మోసగాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పాలి

- విలీన గ్రామాల అభివృద్ధిని చూసి ఆదరించండి
- కాంగ్రెస్ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మరు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం
- అడుగడుగునా జన నీరాజనం


పైడిపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి అరూరికి గజమాలతో స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

కాశీబుగ్గ, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసం వస్తున్న మోసగాళ్లను ప్రజలు నమ్మొద్దని, బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటు వేయాలని బీఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. శుక్రవారం నగరంలోని 3వ డివిజన్‌లోని కొత్తపేట, ఆరపల్లి, పైడిపల్లిలో అరూరి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఊరూరా డప్పుచప్పుళ్లు, మంగళహారతులు, కోలాటాలు, బతుకమ్మలతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరి గులాబీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సారథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి తనను ఓటుతో దీవించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, వారి మాయమాటల్లో ప్రజలు పడొద్దన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. రాష్ట్ర రైతు విమోచన చైర్మన్ నాగుర్ల వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలితా కుమార్ యాదవ్, కార్పొరేటర్ జన్ను షిభారాణీ అనిల్, వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి, డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, బొచ్చు రాజు, పండుగ రవీందర్‌రెడ్డి, జన్ను రాజయ్య, లింగం కోటి, జన్ను సారంగపాణి, చెక్కర స్వామి, ఇట్యాల సతీష్, కేతిరి రాజశేఖర్ పాల్గొన్నారు.

## ప్రచారంలో అరూరికి బ్రహ్మరథం

హసన్‌పర్తి: మండలంలోని వంగపహాడ్, బైరాన్‌పల్లి, సిద్ధాపూర్, అర్వపల్లి, మల్లారెడ్డిపల్లి, హెచ్‌సీఎన్ తండా, కొత్తపల్లిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలు మంగళహారతులు, కోలాటాలు, బతుకమ్మలతో అరూరికి పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అరూరి ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లును అభ్యర్థించారు. ఇప్పటివరకు చేసిన అభివృద్ధిని, జరుగబోయే అభివృద్ధిని వారికి వివరించారు. మూడోసారి కారుగుర్తకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. తాను నియోజకవర్గ ప్రజల కోసం పెద్ద జీతగాడిలా పనిచేస్తానని అన్నారు. మాయమాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ, నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎంపీపీ సునీత, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, జడ్పీటీసీ సునీత, ఒకటో డివిజన్ అధ్యక్షుడు జంగ కుమార్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్‌లు మెరుగు రాజేశ్‌గౌడ్, జక్కు రమేశ్ గౌడ్, సర్పంచ్‌లు కుందూరు సాంబారెడ్డి, జనగాం ధనలక్ష్మికిరణ్, తగరం జెన్నయ్య, కేతపాక శాంతి భగత్, సుమలత రామరాజు, నునావత్ ఐలమ్మా మొగిలి, మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్, మాజీ జడ్పీటీసీ సుభాశ్ గౌడ్, మాజీ గంథాలయ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ అధ్యక్షుడు చింతం శ్రీనివాస్, బైరగోని పరమేశ్వర్, బైరి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ జయశంకర్, ఎంపీటీసీ మంజులా కుమారస్వామి, ఉపసర్పంచ్ సురేందర్, వెంకటేశ్, ధనుంజయ, శ్యామ్, చిరంజీవి, శివకుమార్ పాల్గొన్నారు.


మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న అరూరి రమేశ్


కొంకపాకలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


## ముమ్మరంగా ఇంటింటా ప్రచారం

వర్ధన్నపేట/పర్వతగిరి, నవంబర్ 3: వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిపై కరపత్రాలను ఓటర్లకు పంచుతున్నారు. గతంలో అధికారంలో ఉన్న విపక్ష పార్టీల నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే నిలదీయాలని కోరారు. ఎమ్మెల్యే అరూరి రమేశ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పార్టీ జిల్లా నాయకలు సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, కంజర్ల రవికుమార్, కొండేటి సంపత్, భాస్కర్, శ్రీధర్, భాగ్య, శ్రవన్, అశోక్ పాల్గొన్నారు. కాగా, పర్వతగిరి మండలం కొంకపాక, శ్రీనగర్, చింతనెక్కొండ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రేణులు ఇంటింటి ప్రచారం కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నారు. కరపత్రాలను పంచుతూ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు వివరిస్తున్నారు. చౌటపెల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి మధుసూదన్‌రావు, ఎంపీటీసీ కర్నిళ్ల మోహన్‌రావు, సర్పంచ్‌లు గటిక సుష్మా మహేశ్, సుబ్బారావు, వర్కాల రమేశ్, మాజీ సర్పంచ్ గోపగాని రాజు, బొమ్మెర ఎల్లాగౌడ్, మ్యాక రవి, బెల్లం కుమార్, పల్లెపాటి రఘుపతిరావు, బొక్కల బాబు, రాయబారపు వివేక్, సౌందర్య, సరోజన, యాకమ్మ పాల్గొన్నారు.


వర్ధన్నపేట 10వ డివిజన్‌లో ప్రచారం

## రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో ఉప్పరపల్లి విద్యార్థికి రజతం

వర్ధన్నపేట, నవంబర్ 3: వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి రజత పతకం సాధించాడు. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థి శాగంటి చరణ్ పాల్గొన్నాడు. జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. దీంతో అతడు ఈ పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ చూపి రజత పతకాన్ని సాధించాడు. దీంతో చరణ్‌తో పాటు మంచి శిక్షణ ఇచ్చిన పీఈటీ వీరస్వామిని పాఠశాల ఉపాధ్యాయులు శనివారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు.


రజత పతకం సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు


వంటల పోటీలలో పాల్గొన్న విద్యార్థినులు

## చిరు ధాన్యాలతో వంటల పోటీలు

కాశీబుగ్గ, నవంబర్ 3: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా వంటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 25 రకాల ఆహార పదార్థాలను తయారు చేసి పోటీల్లో పాల్గొన్నారు. అల్పాహారం, మల్టీమిల్లెట్ ఉతప్పం, సజ్జలపూరీ, కొర్రల పొంగలి, సజ్జల కిచిడీ, భోజనాలుగా కొర్రలతో చికెన్, ప్రైఫీస్ బిర్యానీ, అరికెలు, కొర్రల చపాతి, ఊదల పలావ్, సంప్రదాయ చిరుతిళ్లయిన జొన్నల సర్వపిండి, సజ్జల చుర్మా, వివిధ రకాల చిరుధాన్యాల లడ్డూలు, ఖీర్, హల్వా, రాగి బర్ఫీ, రాగిపుట్టు, చిన్నపిల్లలు యువత, అధికంగా ఇష్టపడే రాగుల ధీక్‌షేక్, రాగులు, అరటిపండ్లతో స్మూథీను తయారు చేశారు. వంటల పోటీల్లో పాల్గొన్న వారిని అభినందించారు. కళాశాల డీన్ డాక్టర్ బలరాం, నిర్వాహకులు ఎం.హారిక, చల్లా యశస్వీని, వెంకట్‌రెడ్డి, విద్యాధర్, రాజేంద్రప్రసాద్, గోపిక, సుహాసిని, అవినాశ్, శ్రీజన్, అనూష పాల్గొన్నారు.